సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 14 జూన్ 2024
పేజీలు : 9

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతంను కలుసుకున్న ట్రైనీ ఐ.ఏ.ఎస్‌లు

★ పాలన అంశాలను శిక్షణ లో ఉన్న ఐఏఎస్ లకు వివరించిన కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 13)ః రాష్ట్రానికి కేటాయించబడిన 2023 బ్యాచ్ కు చెందిన ఏడుగురు శిక్షణలో ఉన్న ఐ.ఏ.ఎస్ అధికారులకు, శిక్షణలో భాగంగా మిగతా 3లో

# ధార్ దొంగల ముఠాతో జర జాగ్రత్త

- శివారు ప్రాంతాలు, లాడ్జీల్లో మకాం
- పగటి సమయంలో షేరింగ్ ఆటోల్లో తిరుగుతూ రెక్కీ నిర్వాహణ
- తాళం వేసి ఉన్న ఇండ్లు, శివారు ప్రాంతాల్లో ఉండే ఇండ్లు, గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, అపార్ట్‌మెంట్సే టార్గెట్
- ప్రహరి గోడ దూకి తలపులు బద్దలు కొట్టి ఇండ్లల్లో చోరీ
- అడ్డువస్తే ప్రాణాలు తీసేందుకైన వెనుకాడని ముఠా సభ్యులు
- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100కు డయాల్ చేయాలి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచరిస్తున్న పోలీసులు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-13) : చెడ్డీ గ్యాంగ్ భరతం పట్టిన పోలీసులకు దొంగలు మరోతరహ సవాల్ విసురుతున్నారు. చెడ్డీ గ్యాంగ్ ముఠా రాత్రి సమయాల్లో తాళం వేసిన ఇండ్లల్లో మాత్రమే చోరీకి పాల్పడితే ధార్ ముఠా సభ్యులు మాత్రం అందుకు భిన్నంగా కుంటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే దోపిడి పూనుకుంటున్నారు. రాచకొండ కమీషనరేట్ పరిసర ప్రాంతాల్లో ధార్ అనే భయంకరమైన దొంగల ముఠా సంచరిస్తున్న ఆనవాళ్లను పోలీసులు గుర్తించారు. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి కుంట్లూర్‌లోని ప్రజయ్ గుల్‌మొహర్ గేటెడ్ కమ్యూనిటీలో తాజాగా జరిగిన దోపిడియే ఇదుకు ఉదాహరణగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఒకే రోజు 5 ఇండ్లల్లో ఈ తరహా దోపిడికి ధార్ ముఠా పాల్పడటంతో పోలీసుల మరింత అప్రమత్తం అయ్యారు. భవిష్యత్తులో మరిన్ని భయంకరమైన దోపీడీలకు ఈ ధార్ ముఠా పాల్పడే అవకాశం ఉన్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన ఐదు అంతకన్న ఎక్కువ మంది వ్యక్తులు ఓ దొంగల ముఠాగా ఏర్పడి రాష్ట్రానికి వచ్చి నగర శివారు ప్రాంతాల్లో, చిన్న చిన్న లాడ్జీల్లో తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేసుకుంట్టున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. మిగతా 2లో



### అట్టాహాసంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

# విజయోత్సవ ర్యాలీ

- భారీ గజమాలతో సత్కరించిన బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు
- తిమ్మాపూర్‌లోని ప్రధానవీధుల గుండా పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ర్యాలీ
- ఓట్లువేసి గెలిపించిన ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు : ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి





కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 13): మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలిసభ్యులుగా ఎంపికైన నగారకుంట నవీన్ కుమార్‌రెడ్డి విజయోత్సవ ర్యాలీ గురువారం కొత్తూర్ మున్సిపాలిటి పరధిలోని తిమ్మాపూర్‌లో అట్టాహాసంగా సాగింది. మిగతా 2లో

## కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన మారుతి కిరణ్ బూనేటి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 13)ఃతెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని, హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా బండి సంజయ్ కుమార్ ను గురువారం కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పరిగి నియోజకవర్గ ఇన్చార్జ్ మారుతి కిరణ్ బూనేటి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మరిన్ని ఉన్నతమైన సేవలు అందించి దేశ రాజకీయాలలో చెరగని ముద్ర వేయాలని ఆయన కోరారు.



## పులుసుమామిడి గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదరం

- ఎల్లకొండ గ్రామానికి చెందిన ఆటోను ఢీ కొన్న లారీ
- ప్రమాదంలో ఒకరు మృతి.. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 13)ః వికారాబాద్‌మున్సిపల్ పరిధిలోని వివాహ సంబందం చూడటానికి వెళ్తున్న ఎల్లకొండ గ్రామ వాసుల ఆటోను అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్న సంఘటన వికారాబాద్ మండలం, పులుసుమామిడి గేట్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా 5 మంది పరిస్థితి విషమంగా ఉండటమే కాకుండా 7 మందికి తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గురువారం వికారాబాద్ జిల్లా, నవాబుపేట మండలంలోని ఎల్లకొండ గ్రామానికి ఒకే కుటుంబానికి చెందిన 14 మంది పని నిమిత్తం ఆటోలో వికారాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్తుండగా వికారాబాద్ మండలం, పులుసుమామిడి గేట్ సమీపంలో సిమెంట్ ట్యాంకర్ అతి వేగంగా వచ్చి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బోడ కిష్టయ్య(55) అక్కడిక్కడే మృతి చెందగా, గొల్లగూడ బుచ్చమ్మ(50) ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. ఆటో డ్రైవర్ షాకీర్, గొల్లగూడ కిష్టయ్య, గొల్లగూడ సత్యమ్మ, గొల్లగూడ అంతయ్య, జోగు రాం చంద్రయ్య, బోడ పుష్పమ్మ, పర్వేద పార్వతమ్మ, కొండగళ్ల జంగయ్య, పెంటని నర్సిములు, పెంటని రత్నమ్మ, బోడ లక్ష్మి,గొల్లగూడ చంద్రమ్మ, గొల్లగూడ జంగమ్మలల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మరి కొందరికి తీవ్ర గాయాలు కావడంతో 108 ప్రైవేట్ వాహనంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం కొందరిని సంగారెడ్డి, హైదరాబాద్కు రిఫర్ చేశారు. సమాచారం అందుకున్న వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ నాగరాజు ఆసుపత్రికి వెళ్లి క్షయగాత్రులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.



## అంగన్వాడి టీచర్స్‌కు మెడికల్ కిట్,యూనిఫామ్స్ పంపిణీ

-ఎంపీపీ సుకన్య మరియు జడ్పిటిసి జంగమ్మకు శాలువాతో సన్మానం

-సీజనల్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి ఇబ్రహీంపట్నం సిడి పీఓ శాంతి శ్రీ



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 13): మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీల టీచర్స్ ఇబ్రహీంపట్నం సిడిపిఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... సీజనల్ వ్యాధి బారిన పడకుండా చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచనలు చేశారు. అంగన్వాడి టీచర్లకు మెడికల్ కిట్ మరియు యూనిఫామ్స్ యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కిట్టిలో ప్యారాసిటీ మాల్, సిరప్ తో పాటు, ఆల్బెండజోల్ లోషన్ మరియు 11 రకాల మందులతో వాడాలని అంగన్వాడి టీచర్లకు సూచనలు చేశారు. ప్రతి అంగన్వాడి సెంటర్లు మెడికల్ కిట్టును సద్వినియం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి సెంటర్ కు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు తులసి, అరుణ పాల్గొన్నారు.

### అండర్ డ్రైనేజీ కొరకు రూ.4 లక్షల రూపాయల ప్రొసీడింగ్ అందజేత



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 13) : పోచారం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి. కృపేశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోచారం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలోని అండర్ గ్రౌండ్, డ్రైనేజీ నిర్మాణం కొరకు ఎంపీపీ పి.కృపేశ్ రూ.4 లక్షల రూపాయల ప్రొసీడింగ్ ను గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ...మండలంలో అన్ని గ్రామాల అభివృద్ధికి సమాంతరంగా నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోచారం గ్రామంలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ వాసులు ఎంపీపీ పి.కృపేశ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ప్రజలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 13): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి పుస్తకాలు పంపిణీ చేశారు.గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగం ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని పెంచే విధంగా వుందని వారన్నారు. ఇప్పటికే అన్ని బడుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు పూర్తికావచ్చాయని, ఏకరూప దుస్తులను కూడా బడులు తెరిచే నాటికే అందించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యపడిందని వారన్నారు. మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి స్వశక్తితో ఎదగాలని వారన్నారు. ప్రభుత్వ బడులలో ఉన్నత అర్హతలతో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన బోధన అందిస్తున్నారని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా గోరిగే బీరప్ప ఎంపిక

యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు యాదిష్ నియమిస్తూ నియామక పత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 13): మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగ గొరిగే బీరప్పను ఎంపిక చేస్తూ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు యాదిష్ నియమిస్తూ నియామక పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం అనంతరం బీరప్ప మాట్లాడుతూ.... విద్యార్థి దశలో విద్యార్థి సమస్యల పైన అనేక పోరాటాలు నిర్వహించారు. కార్యకర్తను నాయకుడిగా గుర్తించి, ఏబీవీపీలో కళాశాల అధ్యక్షులుగా, యాచారం మండలం కన్వీనర్ గా, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా, ఎస్ ఎఫ్ స్ రాష్ట్ర కన్వీనర్ గా సంఘంలో బాధితుల స్వీకరించి పనిచేసిన అనుభవం ఉన్నదని ఆయన విలేకరులతో చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యలపై విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు బీజీవైఎం కార్యక్రమాలకు హాజరై ప్రజల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు

నాపై నమ్మకం ఉంచి జిల్లా పదవి బాధ్యతకు సహకరించిన %దీజ్రీ% జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, మరియు%దీజేవీ% జిల్లా అధ్యక్షులు %ు%. యదీష్ ,%ాజ% మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ మండల పార్టీ సీనియర్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో షెటర్లు. స్థలం లీజుకు టెండర్ల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనర్సప్ప



యాచారం, మేజర్ న్యూస్ (జాన్ 13): యాచారం బస్టాండ్ నందు ఆర్టీసీకి సంబంధించిన షట్టర్లు,ఖాళీ స్థలాల్లో తాత్కాలిక షెడ్లు, పార్కింగ్ ఏర్పాటు, ఐదేళ్ల పాటు అద్దె ప్రాతిపదికన లీజుకు ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు అవకాశం కల్పించారు.ఆసక్తిగల వ్యాపారవేత్తల నుండి టెండర్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నరసప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యాచారం పరిసర ప్రాంత వ్యాపారవేత్తలైన వారు యాచారం బస్టాండ్ ఆవరణలో టీ స్టాల్,పార్కింగ్, ఫుట్ వేర్ , కూల్ డ్రింక్స్ %�cd% స్నాక్స్,దుకాణ సముదాయాల నిర్వహణ కోసం ఔత్సాహికుల నుంచి టెండర్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. డిఓ/హెచ్ఆర్ కార్యాలయం ఎంజీబీఎస్ నందు సంప్రదించి శివశంకర్ ద్వారా దరఖాస్తులను స్వీకరించి ఈ నెల 18న ఉదయం 12 గంటల లోపల దరఖాస్తులను టెండర్ బాక్సులో వేయాలని ఇతర వివరాలకు 8330935733, 9703037357 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

### ఇంజాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 13) : తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా హరిత ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, విద్యార్థులను విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేర్చే బాధ్యత ప్రతి తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయులదన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, రంగా కృష్ణ గౌడ్, మున్సిపల్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, ఆపిల్ అవెన్యూ కాలనీ అధ్యక్షుడు నాయిని చెన్నా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయత్ రామ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టాహాసంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

# విజయోత్సవ ర్యాలీ

**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నియో జకవ ర్గంలోని వివిధ మండలాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పదవీప్రమాణస్వీకారోత్సవ అనంతరం నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్సీకి తిమ్మాపూర్‌లో బిఆర్ఎస్ యువనాయకుడు శివచారి ఆధ్వర్యంలో చేగూర్ రోడ్డు వద్ద పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ తిమ్మాపూర్ పట్టణంలోని ప్రధానవీధుల గుండా పార్టీ శ్రేణుల ఆనందోత్సాల మధ్య సాగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటానని భరోసానిచ్చారు.ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరంచేందుకు ఎల్లవేళలా ముందుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మండలంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధార్ దొంగల ముఠాతో జర జాగ్రత్త



**మొదటిపేజీ తరువాయి...** ఈ ముఠా సభ్యులు పగలు సమయంలో షేరింగ్ ఆటోలో తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తున్నారని గుర్తించారు. తాళం వేసి ఉన్న ఇండ్లు, శివారు ప్రాంతాల్లో ఉండే ఇండ్లు, గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, అపార్ట్మెంట్స్‌పై వీరీ ప్రధాన టార్గెట్. రాత్రి సమయంలో మెయిన్‌గేట్ నుండి కాకుండా గోడదూకి ఇంటి తలపులు కొడుతారు. తలపులు తీయగానే ఇంట్లో ఉన్నవారిని కొట్టి ఇంట్లోకి చొరబడుతారు. ఇంట్లో వారు ప్రతిఘటిస్తే వారి ప్రాణాలు సైతం తీసీ ఇంట్లో ఉన్న బంగారం, నగదు, విలువైన వస్తువులను దోచుకొని వెళ్తారు. ధార్ ముఠా నుంచి రక్షణ పొందాలంటే ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీసు తెలుపుతున్నారు. రాత్రి సమయాల్లో గుర్తుతెలియన వ్యక్తులు తలుపు తడతే తొందరపడి ఎట్టిపరిస్థితుల్లో తలుపు తీయవద్దని పోలీసు హెచ్చరిస్తున్నారు. వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వచ్చిన వ్యక్తుల్ని కుటికీలోంచి చూసి మీ కాలనీవాసులను, గ్రామ ప్రజలను ఫోన్ ద్వారా అప్రమత్తం చేయాలని పోలీసులు తెలిపారు. అలాగే మీ కాలనీల్లో, గ్రామాల్లో అనుమానితులు కనిపిస్తే వెంటనే 100కు గాని స్థానిక పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని పోలీసు శాఖ సూచిస్తుంది. ధార్ ముఠా నుంచి రక్షణ పొందేందుకు స్థానిక యువత ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. కాలనీలు, గ్రామాల్లో ఎక్కడి అక్కడ కట్టుదిట్టమైన నిఘా వలయాన్ని స్థానిక ప్రజలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు రాత్రి సమయాల్లో మరింత అప్రమత్తంగా ఉంటే తప్ప ఈ ముఠాను ఎదుర్కొలేమన్నారు. ప్రజల సహకారంతోనే ఈ ముఠా ఆగడాలను ఛేదించగలమని పోలీసులు పేర్కొంటున్నారు. ప్రజల ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గోగు వెంకట్ నారాయణ రెడ్డి



కేశంపేట, మేనేజర్ న్యూస్, (జూన్ 13): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకరణ సందర్భంగా అసెంబ్లీలో నవీన్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ కేశంపేట్ మండలం సీనియర్ నాయకుడు లేమామిడి గోగు వెంకట్ నారాయణ రెడ్డ

# ఆర్థిక అక్షరాస్యత ఎంతో ముఖ్యం...

- రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం గోమతి
- కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని సందర్శించిన ఆర్బీఐ, లీడ్ బ్యాంకు అధికారులు





కీసర,మేజర్ న్యూస్(జూన్,13) :ఆర్థికాభివృద్ది సాధనలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో ముఖ్యమని ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిఎఫ్ఎల్ ( సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ) కేంద్రాలు కృషి చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం గోమతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్థిక అక్షరాస్యత (సి ఎఫ్ ఎల్) కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లీడ్ బ్యాంక్ అధికారులతో కలిసి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు, బీమా ప్రయోజన పథకాలు బ్యాంకుల ద్వారా ప్రజలు లబ్ధి పొందేలా సి ఎఫ్ ఎల్ కేంద్రాలు పనిచేయాలని సూచించారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపై సంపూర్ణ అవగాహన కల్పిస్తున్న ఎస్ ఎస్ టి (సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్) ఎన్జీవో సంస్థ సేవలు అభినందనీయమన్నారు. అలాగే ప్రజలను మోసగిస్తున్న సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలనే సందేశాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజనలాంటి పథకాలన్నీ సద్వినియోగం తీసుకోవాలన్నారు. ఆడపిల్లలు భారం కావద్దని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకంలో ప్రతి ఒక్కరు ఖాతాలను ప్రారంభించాలని కోరారు. ఆడపిల్ల బంగారు భవిష్యత్తుకు చిన్న వయసు నుండే పొదుపు చేసుకుంటూ ఆర్థిక లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉండి పొదుపు ప్రయోజనాలను పొందాలని సూచించారు. బ్యాంకులు అందించే సేవలను ప్రతి ఒక్కరు లబ్ధి చెందేలా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనను పెంపొందించడానికి, ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కుటుంబం బడ్జెట్ రూపొందించుకొని ఆర్థిక ప్రగతిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లీడ్ బ్యాంకు అధికారులు సతీష్ కుమార్, లక్ష్మీకాంత్, ఎస్ ఎస్ టి డిస్టిక్ కో – ఆర్డినేటర్ అంబిక, కీసర సి ఎఫ్ ఎల్ సభ్యులు విశ్వనాథ్, భానుశ్రీ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 13): రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, జయతీర్థచారి, బాల్‌రాజ్, మొగులయ్య, రహమత్‌ఖాన్, వాహేద్, ఖాలేద్ తదితరులు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 13): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ శంకర్‌నాయక్ గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, హన్మాన్‌నాయక్, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, ఆయా మోతిబాయి తదితరులు పాల్గొన్నారు.

### నేడు డీఈఓ కార్యాలయంలో

## స్పెషల్ బీఎడ్ ఎస్‌జిటి

**ఉపాధ్యాయులు ధృవపత్రాల పరిశీలనకు రావాలి....**

**డీఈఓ రేణుకాదేవి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్13): వికారాబాద్ జిల్లాలోని స్పెషల్ బీఎడ్ చేసిన ఎస్‌జిటి ఉపాధ్యాయులు నేడు ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని విద్యాశాఖాధికారి కార్యాలయంలో ధృవపత్రాల పరిశీలనకు హాజరుకావాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.రేణుకాదేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ధృవపత్రాల పరిశీలనకు వచ్చే ఉపాధ్యాయులు ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్,ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంకు కార్డు మరియు అపాయింట్‌మెంట్ ఆర్డర్ రెండూ సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకుని హాజరుకావాలని ఆమె కోరారు.అదే విధంగా సంబంధిత ఫార్మాట్ తీసుకునిరావాలని తెలిపారు.

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతంను కలుసుకున్న ట్రైనీ ఐ.ఏ.ఎస్‌లు

**మొదటిపేజీ తరువాయి...**

డాక్టర్: మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ఇన్ స్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్: శశాంక్ గోయల్ ఆదేశాల మేరకు గురువారం మేడ్చల్ జిల్లా శామీర్ పేటలోని జీనోమ్ వ్యాలీని సందర్శించారు.ఇక్కడ బయోలాజికల్ ఇ – లిమిటెడ్ సెజ్ యూనిట్ కు చెందిన సైంటిస్టులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా సైంటిస్టులు వివిధ రకాల వ్యాక్సిన్ల తయారీ విధానాన్ని శిక్షణ లో ఉన్న ఐ.ఏ.ఎస్ లకు వివరించారు.

ఇండియన్ మెడికల్ సైన్స్ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన వ్యాక్సిన్లను అందజేస్తున్నందుకు సైంటిస్టులను ట్రైనీ ఐ.ఏ.ఎస్ లు అభినందించారు. అనంతరం వారు మేడ్చల్ – మల్కాజ్గిరి కలెక్టరేట్ ను సందర్శించారు. ఇక్కడ వివిధ పాలనా అంశాలను కలెక్టర్ గౌతం ట్రైనీ కలెక్టర్లకు వివరించారు. తదుపరి వారు అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి నోడల్ ఆఫీసర్ డాక్టర్: శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్: వెంకట శేఖర్ తదితరులు ట్రైనీ ఐ.ఏ.ఎస్ ల వెంట పర్యటించారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 13):

కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే, పాఠశాల కరస్పాండెంట్ ఆర్.గురునాథ్‌రెడ్డి గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ జయతీర్థచారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తున్న దృశ్యం.

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 13): ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్యాను అందిస్తున్నామని తెలంగాణ మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని జినుగుర్తి గేటు వద్ద ఉన్న తెలంగాణ మాడల్ స్కూల్లో నూతన విద్యార్థుల నుంచి ఆడ్మిషన్ తీసు కున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ...తెలంగాణ మాడల్ స్కూల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు ఉన్నాయన్నారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, నోట్ పుస్తకాలు ,యూనిఫాంలను అందజేస్తామన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్లో విద్యార్థినీలకు హాస్టల్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 13): మండలం లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కేశవరెడ్డి ఏఏపిసి చైర్మన్ శకుంతల నరసింహారెడ్డి నర్సింలు ఉపాధ్యాయులు మల్లికార్జున్ సాయిల్ గౌడ్ వీరన్న రేణుక శానమ్మ ఫాజియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా.. రేవంత్ మిత్రమండలి నేత సూధిని శరత్‌రెడ్డి సేవలు

- ఆపదలో ఉన్నవారికి ఆర్ధిక తోడ్పాటు, యువతకు క్రీడాకిట్లు, క్రికెట్ పోటీలతో ప్రోత్సాహం
- తన తండ్రి స్మారకార్థం భక్తులకు అన్నదానం, ఆలయాల అభివృద్దికి సహకారం
- పుట్టిపెరిగిన సొంత గ్రామాభివృద్దే సంకల్పంగా ముందుకు సాగుతున్న రేవంత్ మిత్రమండలి నేత


సామాజికసేవా కార్యక్రమాలతో దూసుకుపోతున్న సూధిని శరత్‌రెడ్డి


క్రికెట్‌పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న శరత్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 13): సివిల్ కాంట్రాక్టర్‌గా నిత్యం బిజి బిజీగా వుంటూనే పుట్టిపెరిగిన సొంత గ్రామ అభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తూ ముందుకు సాగుతున్నారు మాడ్గుల మండల కేంద్రానికి చెందిన రేవంత్‌మిత్రమండలి నేత సూధిని శరత్‌రెడ్డి. విలువలతో కూడిన రాజకీయాలు సల్పి మాడ్గులకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి స్ఫూర్తితో, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డిల అడుగుజాడల్లో ముందుకు సాగుతూ గతకొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవకు పాటుపడుతున్న ఈయన మాడ్గుల మాజీ వార్డుసభ్యులు దివంగత సూధిని బాల్‌రెడ్డి కుమారుడు. స్వార్ధచింతనలేకుండ ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక తోడ్పాటునందిస్తూనే తన తండ్రి స్మారకార్థం యువతకు క్రీడాపోటీల ఏర్పాటు, క్రికెట్‌కిట్లు, బహుమతులు అందజేయడం వంటివే కాకుండ ఆధ్యాత్మిక భావాల పెంపుకు చేయూతనిస్తూ భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి జన్మదిన, వర్ధంతిలతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో శరత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. ప్రజాసేవే పరమావధిగా దశాబ్ధా కాలంగా పేదలకు సేవలందిస్తున్న ఈయన గత రెండేళ్ళ కాలంగా సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తూ స్థానికులను ఆకట్టుకుంటున్నారు. ఈ యేడాది జనవరి 16న మాడ్గులలో శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో సూధిని జైపాల్‌రెడ్డి 82వ జయంతిని విజయవంతం చేయడమే కాకుండ ఎస్‌జెఆర్ జయంతిని, తన బాల్యమిత్రుడు సూధిని జగదీశ్వర్‌రెడ్డి (చింటు) స్మారకార్థం మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్‌లు ఏర్పాటుచేసి యువతను ప్రోత్సహిస్తూ సూధిని శరత్‌రెడ్డి విజేతలకు ప్రధమ, ద్వితీయ బహుమతులు సమకూర్చి అందజేశారు. అదేవిధంగా యేడాది ఫిబ్రవరిలో మండల కేంద్రంలోని లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణంను పురస్కరించుకొని శరత్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. అంతేగాకుండ గతనెలలో మాడ్గుల మండల కేంద్రానికి చెందిన అన్నెపాక ప్రవీణ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి పొందుతుండగా స్థానిక నాయకులతో కలిసి శరత్‌రెడ్డి బాధితున్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మాడ్గులకు చెందిన పులికంటి లక్ష్మయ్య భార్య పులికంటి పద్మ ఆమనగల్లు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకోగా ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ఆమె కుటుంబీకులను శరత్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ యేడాది ఏప్రిల్‌లో మాడ్గులలో సూధిని శరత్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపించి స్థానికుల మన్ననలు పొందారు. అదే విధంగా ఇటీవల పెద్దమాడ్గులకు చెందిన రైతు జల్లెల రాజుకు చెందిన కాడెద్దు విద్యుద్ఘాతంతో మృత్యువాతపడ్డ విషయం తెలుసుకొని స్థానిక నాయకులతో కలిసి శరత్‌రెడ్డి బాధిత రైతుకు


దివంగత సూధినికి నివాళులర్పిస్తున్న రేవంత్‌మిత్రమండలి నేత శరత్‌రెడ్డి

ఆర్థిక సహాయం అందజేసి భరోసానిచ్చారు. ఉన్నంతలో పరులకు సహాయపడాలన్న తపన, ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న రేవంత్‌మిత్రమండలి నేత శరత్‌రెడ్డిని గురువారం మేజర్‌న్యూస్ పలుకరించగా తన తండ్రి స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే పుట్టిపెరిగిన సొంత గ్రామాభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందస్తానని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రజలందరు ఆదరించి అవకాశం ఇస్తే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ్తానని వివరించారు. ఏది ఏమైనా పుట్టి పెరిగిన సొంత గ్రామానికి మేలుచేయాలన్న తపనతో ముందుకుసాగుతున్న రేవంత్‌మిత్రమండలి నేత సూధిని శరత్‌రెడ్డికి ప్రజల ఆధరణ, అండదండలు చేకూరాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 13) : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన నవీన్‌కుమార్ ఎమ్మెల్సీగా శాసన మండలిలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నవీన్‌కుమార్ రెడ్డి లక్ష్మీ దంపతులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి అల్లాడ శేఖర్, గ్రంథాలయ కమిటీ మాజీ డైరెక్టర్ అందె జంగరాజ్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కేవలం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.

## బీజేఎంసీలో పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తా

### మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని కార్పొరేషన్ మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్ అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ ప్రభుత్వ పాఠశాలను స్థానిక కార్పొరేటర్ భూపాల్‌గౌడ్‌తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వామపక్షాలతోనే దేశ భద్రత సాధ్యం : సీపీఐ జాతీయ నాయకుడు పల్లా వెంకట్ రెడ్డి

- ఆర్ఎన్ఆర్ కాలనీలో సీపీఐ పార్టీ కౌన్సిల్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి,
- ఆర్కేనగర్‌లో నిర్వహించిన ప్రజా బహిరంగ సభకు హాజరైన సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-13) : వామపక్ష పార్టీలతోనే దేశ భద్రత సాధ్యం అవుతుందని సీపీఐ జాతీయ నాయకుడు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఐ పార్టీ కౌన్సిల్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం గురువారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి ఆర్ఎన్ఆర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ నాయకుడు పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారీ ముఖ్య అతిదులుగా హాజరైయ్యారు. ఈ సమావేశంలో పార్టీ నిర్మా ణం, ప్రజా సంఘాల పటిష్టత, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు స్థానిక ఎన్నికల్లో సీపీఐ పాత్ర పై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధి ఆర్కేనగర్‌లో నిర్వహించిన ప్రజా బహిరంగ సభలో పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటి నర్సింహా, కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన లౌకిక ప్రజాస్వామ్య వామపక్ష పార్టీ సీపీఐ అన్నారు. భారత జాతి విముక్తికై బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప పార్టీ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా, భూస్వామ్య దోపిడి వర్గాలకు అడ్డుగా నిలిచి గ్రామీణ ప్రాంతాల్లో దోపిడి, అణిచివేతకు గురవుతున్న ప్రజరలను చైతన్యం చేయడంతో పాటు స్వరాష్ట్ర తొలిదశ ఉద్యమానికి నాంది పలికిన పార్టీ సీపీఐ అన్నారు. హైదరాబాద్ నగర శివార్లో భూపోరాటలు చేసి వేలాది మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన పేదోళ్ల పార్టీ అన్నారు. దేశ రాజకీయాలు ప్రమాదంలో ఉన్నాయని, ప్రజాస్వామ్యంలో ఓటును డబ్బు, మద్యం లిక్కర్ మాఫియాతో పాటు మతం అనే మాద్యం శాసిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ దేశ సంపదను తన అనుచరులైన 25 మందికి దోచిపెడుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నాడని ఆరోపించారు. ప్రజా సంక్షేమమే తమ పార్టీ అభిమతమని అందుకోసం ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలందరికి ఇండ్లు ఇచ్చేంత వరకు భూపోరాటాలు ఆగవన్నారు. ఈ సందర్భంగా ఆర్కేనగర్‌కు చెందిన సుమారు 50 మంది పార్టీలో చేరగా వారి మెడలో కండువా కల్పి సీపీఐ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటి నర్సింహా, కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్, వేణుగోపాల చారి, మల్లయ్య గౌడ్, ఉప్పలయ్య, జమీల, భరత్, గోపి, పాపయ్య, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# పాఠాలు చెప్పడం, ఉద్యమాలు చేయడం

# అతడి నైజం

## రంగారెడ్డి జిల్లా (పశ్చిమ) టిజేఏసీ జిల్లా మాజీ చైర్మెన్ కె.శ్రీనివాస్



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రసంగిస్తూ...



2023 జూన్,10 న జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 14)ః జిల్లాలో తెలంగాణ ఉద్యమమే లేదు, ఆంధ్ర పాలకులు ఏమి చేసిన చెల్లుతుంది అంటున్న రోజులవి సామాజిక స్పృహ ఉన్న కొందరు అధ్యాపకులు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సభ్యులు తరగతులలో విద్యార్థులకు తెలంగాణ ఆవశ్యకతను తెలియజేస్తూ ఉద్యమ పాఠాలు చెపుతూ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోయేందుకు ' తెలంగాణ లెక్చరర్స్ ఫోరం' (టిఎల్‌ఎఫ్‌ను) ను ఏర్పాటు చేశారు.దీనికి సీనియర్ అధ్యాపకులు, యాజమాన్య సభ్యులు, విద్యావేత్త కె.శ్రీనివాస్ చేసిన కృషి, సహకారం ఉంది.

టిఎల్‌ఎఫ్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబరు,17 వ తేదీన ఘనంగా నిర్వహించే 'తెలంగాణ విమోచణ దినోత్సవ వేడుకలు' బాగా కలిసి వచ్చాయి. వేడుకల నిర్వహణకు, అన్ని వర్గాలను వేడుకలలో భాగస్వాములను చేయడంలో శ్రీనివాస్ కృషి అద్వితీయం. దీనితో విద్యార్థులలో తెలంగాణ భావజాల వ్యాప్తి విశేషంగా జరిగింది. మరో వైపు విద్యార్థి ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. దీనికి అప్పటి టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షులు ఎన్.శుభప్రద్ పటేల్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ పరిస్థితులలో వికారాబాద్ లోని అధ్యాపకులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘాల నేతలు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి అప్పటి నలంద కళాశాలలో సమావేశమై స్థానికంగా 'తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ' ఒకటి ఏర్పాటు చేసుకున్నారు. దీనికి సమన్వయ కర్తలుగా ఇద్దరిని నియమించారు. అందులో శ్రీనివాస్ ఒకరు.అప్పటి నుండి ఏంఅ అధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు కొనసాగాయి.

అందులో భాగంగా ఏంఅ అధ్వర్యంలో పగలు 'రిలే నిరాహార దీక్షలు'జరుగుతుంటే, టిఎల్‌ఎఫ్ అధ్వర్యంలో సాయంత్రం వేలళ్లో గ్రామాల్లో ప్రజలలో చైతన్యం కల్గించడానికి 'ప్రజా చైతన్య యాత్ర ' ఒకటి స్థానిక ధూంధాం కళాకారుల సహకారంతో చేపట్టారు. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ శ్రీనివాస్ అందరి మన్ననలు పొందారు. ఆ పరిస్థితులలో 2010 సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని ప్రణాళిక బద్దంగా ముందుకు తీసుకొని పోవదానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణ లో ప్రొ.కోదండరాం అధ్యక్షులుగా 'తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ'(టిజేఏసి) ఏర్పాటు చేసి, జిల్లాల వారిగా రాష్ట్ర భాద్యులు వెల్లి జిల్లా టిజేఏసి కార్యవర్గాలను ఎన్నిక చేశారు. అందులో భాగంగా వికారాబాద్‌కు రాష్ట్ర జెఏసి అధికార ప్రతినిధులు సి.విట్టల్, కత్తి వెంకట స్వామి లు వచ్చి అందరితో చర్చించి ఏకగ్రీవంగా కె.శ్రీనివాస్ ను పశ్చిమ రంగారెడ్డి జిల్లా చైర్మెన్‌గా ఎన్నిక చేసి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. అప్పటి నుండి జిల్లాలోఉద్యమ భాధ్యతలు పూర్తిగా శ్రీనివాస్ పై పఢ్డాయి.

జిల్లా భాధ్యులను తీసుకొని పోయి తాండూరు, పరిగి, చేవెళ్ల, వికారాబాద్, రాజేంద్రనగర్ నియోజక వర్గాల్లో టిజేఏసిలను కమిటీలను శ్రీనివాస్ నియమించారు. నియోజకవర్గ భాధ్యులు మండల కేంద్రాలకు వెళ్లి మండల జేఏసీలను, మండల భాధ్యులు గ్రామాలకు వెళ్లి గ్రామ జేఏసిలను నియమించారు. ఈ రకంగా ఉద్యమ నెట్ వర్క్ ఏర్పాటు చేయడం తో రాష్ట్ర జేఏసి పిలుపు ఇచ్చిన సునాయాసంగా విజయవంతం కావడం జరిగినది. రాష్ట్ర స్థాయిలో ఎవరు పిలుపు ఇచ్చిన టిజేఏసి జిల్లా చైర్మెన్ శ్రీనివాస్, టిఎస్‌జేఏసి జిల్లా చైర్మన్ శుభప్రద్ పటేల్ లు జోడెద్దులులా కార్యక్రమాలను విజయవంతం చేసే వారు. రాష్ట్ర స్థాయిలో చేపట్టిన సడక్ బంద్, రాష్ట్ర బంద్, రైల్ రొకో, సంసద్ యాత్ర, మిలియన్ మార్చ్, సాగరహారం లాంటి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వీరు చేసిన కృషి మరువలేము. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వీరికి వందలాది మంది విద్యార్థులు, మేధావులు, న్యాయవాదులు, ప్రజా ఉద్యోగ సంఘాలు పూర్తి సహకారం అందించారు.

దీనితో జిల్లాలో ఉద్యమ మే లేదు అన్న పరిస్థితి నుండి జిల్లాకు మంత్రులు, ఆంద్ర నాయకులు రావడానికి భయపడే పరిస్థితి వచ్చేసింది. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలకు తీసీపోని విదంగా జిల్లాలో తెలంగాణ ఉద్యమం కొనసాగింది. చివరికి 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం సిద్దించింది.2009 నుండి 2014 వరకు దాదాపు ఆరు సంవత్సరాలు ఉద్యమానికి నాయకత్వం వహించి రాష్ట్రాన్ని సాదించిన తరవాత సంబరాలు జరుపుకొనే వరకు శ్రీనివాస్,శుభప్రద్ లు వెనుతిరుగని పోరాటం చేశారు. గల్లీ నుంచి డిల్లీ వరకు జరిగిన అన్ని కార్యక్రమాలలో వీరు క్రీయాశీల పాత్ర పోషించారు.

### వికారాబాద్ జిల్లా సాదనః

రాష్ట్ర సాదన ఉద్యమం తో పాటు వికారాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన వికారాబాద్ జిల్లా సాదన ఉద్యమాన్ని చేపట్టేందుకు ఉద్యమ కాలం లోనె ఉద్యమ నేతలతో 'వికారాబాద్ జిల్లా ఫోరం ( విడిఎఫ్)ను శ్రీనివాస్, శుభప్రద్ పటేల్‌ల నేతృత్వం లో ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంలో ప్రభుత్వానికి వికారాబాద్ జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ను నివేదించారు. విడిఎఫ్ అద్వ ర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ కు,మంత్రులకు తద్వారా ముఖ్యమంత్రికి నివేదించారు. జిల్లా ఏర్పాటు కలను సాకారం చేసుకోవడంలో విడిఎఫ్ కృషి అంటే శ్రీనివాస్, శుభప్రద్‌ల కృషి ఉంది. జిల్లా ఏర్పాటు సంబరాలను వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ లో ఘనంగా జరిపించారు. తెలంగాణ ఉద్యమంలో వికారాబాద్ జిల్లా సాదనలో చేసిన కృషికి గత సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం జరిపిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో సుపరిపాలన దినోత్సవం (జూన్ 10న) తెలంగాణ జేఏసి జిల్లా ఛైర్మన్, విడిఎఫ్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ ను జిల్లా కలెక్టరు, రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్, తదితరులు ఘనంగా సన్మానించారు.

### 'చార్మినార్' జోన్ సాదనలో..

కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత రాష్ట్రంలో కొత్తగా జోన్ లను ఏర్పాటు చేశారు.అందులో వెనుకబడిన జిల్లాగా ఉన్న వికారాబాద్ జిల్లాను గద్వాల జోగులాంబ జోన్ లో చేర్చారు. దీనితో విడిఎఫ్ అద్వర్యంలో వికారాబాద్‌లో జరుగుతున్న ఉద్యమంలో పాల్గొంటూ రాష్ట్ర మంత్రులను కలిసి జోన్ మార్పు కై నివేదించడం జరిగింది. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు రావడం, తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం, హామీ మేరకు వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల జోన్ నుండి చార్మినార్ జోన్ లోకి మార్పు చేయడం జరిగింది. జిల్లా ప్రజల కోరిక తీరింది...

### నిరుద్యోగులను ప్రొత్సహించడంలోః

జోన్ మార్పిడితో జిల్లాలో మొదటి సారిగా అత్యధిక ప్రయోజనం ఎస్ఐ నియామకాలలో జరిగింది. మున్నెన్నడూ లేని విధంగా ఏకంగా 49 మంది జిల్లా అభ్యర్థులు ఎస్ఐ లు గా ఎంపిక కావడం సంతోశాన్ని ఇచ్చింది. వీరందరిని విడిఎఫ్ అద్వర్యంలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా ఘనంగా సన్మానింప జేశారు. ఆ తరువాత జిల్లా నుండి సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన పెద్దేముల్ మండలం గొట్లపల్లి యువకుడిని కూడా విడిడిఎఫ్ ప్రతినిధులు శ్రీనివాస్, శుభప్రద్ పటేల్‌ల నేతృ త్వంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ససన్మానింప జేయడం జరిగింది



జిల్లా కలెక్టరెట్ భవన ప్రారంభోత్సవానికి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కె సిఆర్‌కు జిల్లా సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తు



2023 సెప్టెంబర్,2న ఎస్ఐగా ఎంపికైన జిల్లా అభ్యర్థులకు సన్మానం సందర్భంలో

## వికలాంగులకు ఆర్టీసీ బస్ పాసుల పంపిణీ



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-13) : అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వికలాంగులకు ఆర్టీసీ బస్ పాసుల పంపిణి కార్యక్రమానికి ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ ముఖ్య అతిదిగా హాజరై జడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణితో కలిసి బస్ పాస్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వికలాంగులకు ప్రభుత్వం ఆసరా ఫించన్లు అందజేస్తూ వారికి ఆర్ధిక చేయూతను అందజేస్తుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారన్నారు. హైదరాబాద్ డిపో-2 నుంచి వచ్చిన బస్ పాస్‌లను వికలాంగుల సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, ఆర్టీసీ ఉద్యోగి అంజయ్య, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ డివిజన్‌లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి
### కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 13): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మెన్ చంద్రకళ, జయలక్ష్మి, సావిత్రి, ప్రిన్సిపల్, టీచర్లు, సావిత్రి, రాజు యాదవ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంధంగూడ గ్రామకంఠం స్థలాన్ని కాపాడాలి
### : కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీకాంత్, దుడ్డు ఆకాష్‌లు




గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 13) : గండిపేట్ మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ గ్రామంలోని గ్రామకంఠంలోని స్థలంలో గిరిధారి కన్‌స్ట్రక్షన్ వారు అక్ర మ నిర్మాణాలు చేసేందుకు యత్నిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీకాంత్, దుడ్డు ఆకాష్‌లు అన్నారు. గురువారం ఈ మేరకు సీడీఎంఏ కార్యాలయంలో అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న గ్రామకంఠం భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడానికి యత్నిస్తున్నారన్నారు. ఈ మేరకు అధికారులు స్పందించాలని అధికారులను కోరినట్లు వివరించారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని వివరించారు.

## వ్యాపార సంస్థలుగా ప్రైవేట్ పాఠశాలలు
### ★బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మంద యాదగిరి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 13): ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార సంస్థలుగా మారాయని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మంద యాదగిరి ఆరోపించారు. గురువారం పత్రిక ప్రకటలో తెలుపుతూ...మహేశ్వరం, కందుకూరు మండలాలలో వెలిసిన ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఇచ్చుల విడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనీ ఫామ్స్, స్టేషనరీ అధిక ధరలకు అమ్ముతూ తల్లిదండ్రుల జేబులకు చిల్లు వేయడం జరుగుతుందన్నారు. మహేశ్వరం, కందుకూరులో శ్రీచైతన్య టెక్నో పేరుతో వెలసిన పాఠశాలలో నైపుణ్య లేని ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన అందిస్తున్నారని ఆరోపించారు. వసతులు నిల్లు, ఫీజులు ఫుల్లుగా ప్రైవేట్ తీరు ఉన్నదని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలను పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని యాదగిరి డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి
### ★కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు మహేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 13): తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై ఉద్యమంలో భాగంగా కళాకారుల చేసిన త్యాగం ప్రభుత్వం గుర్తించి ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడు మస్కు మహేష్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గుమ్మడవెల్లిలో ఏర్పాటు చేసిన ఉద్యమ కళాకారుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సమయంలో కాలికి గజ్జ కట్టి, గోసి గొంగడేసి పల్లెపల్లెకు తిరిగి గొంతెత్తి ధూంధాంగా పాట పాడిన గొంతులు మూగపోయాయని ఆయన ఆవేదన చెందాడు. ఉద్యమంలో గ్రామీణ కళాకారులు రాత్రనక, పగలనక నిద్ర లేకుండా గ్రామ గ్రామాన తిరిగి ఉద్యమ చైతన్యం నింపి, తెలంగాణ వస్తే వచ్చే లాభ నష్టాలను ప్రజల మనసులకు అత్తుకునే విధంగా చేసిన కళాకారులు కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని తమ ఆవేదనను వెల్లిబుచ్చారు. దయనీయ స్థితిలో ఉన్న కళాకారుల కుటుంబాలకు గత ప్రభుత్వం కళాకారులకు ఇంటి స్థలాలు, ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని తెలిపారు. ఇప్పుడైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వమైనా ఉద్యమ కళాకారులను గుర్తించి ఉద్యోగం, ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ధన్నారం జంగయ్య, శివకుమార్, కిరణ్ కుమార్, మహేందర్ పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 13) : నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న యువజన కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆకాష్ తదితరులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 13) : నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్ తదితరులు

## ఈనెల 15న ఉపాధి హామీ సమస్యల పరిష్కారానికి జిల్లా సదస్సు

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 13) :ఉపాధి హామీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈనెల 15న షాద్‌నగర్‌లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ సంఘం అధ్యక్షులు అంజయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఈసదస్సుకు ఎన్ఆర్‌జిఎస్‌పీడీ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కాలకొండ కాంతయ్య బాలమల్లేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరవుతున్నారన్నారు. జిల్లా నలమూలల నుంచి ఉపాధి కూలీలు, సీపీఐ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అట్టాహాసంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రమాణస్వీకారోత్సవం
### ★ప్రమాణస్వీకారోత్సవానికి తరలివచ్చిన పార్లమెంట్ సభ్యులు, వివిధ రాష్ట్రాల బిజెపి నేతలు
### ★వివరాలు వెల్లడించిన బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 13): న్యూఢిల్లీలోని శాస్త్రిభవన్‌లో గురువారం సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రిగా పదవి ప్రమాణస్వీకారం చేశారని భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి తెలిపారు.అట్టాహాసంగా సాగిన ఈ కార్యక్రమానికి బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్, డి.కె అరుణమ్మ, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, జి.నగేష్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల బిజెపి ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు తరలివచ్చి కిషన్‌రెడ్డికి అభినంధనలు తెలిపారని తుమ్మేటి వివరించారు. ఈ మేరకు ఆయన గురువారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పదవీప్రమాణస్వీకారం చేస్తున్న గంగాపురం కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌లు తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేసేలా కృషిచేస్తారన్న ధీమా వ్యక్తం చేశారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన నార్సింగి మున్సిపాలిటీ అధికారులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 13) : నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. 111 జీవో పరిధిలోకి వచ్చే భూముల్లో చేపట్టిన నిర్మాణాలపై అధికారులు కన్నెర్ర చేశారు. ప్రధానంగా వట్టినాగులపల్లిలోని శంకర్‌హిల్స్ లే అవుట్ సర్వే నెంబర్ 96, 97 లలోని నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ కూల్చివేత ల్లో డీటీఎఫ్, హెచ్ఎండీఏ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు భారీ బందోబస్తును కల్పించారు.

## వట్టినాగులపల్లికి బస్సు సదుపాయాన్ని కల్పించాలి : కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 13) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో ప్రజలు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి శేఖర్, సోమయల మల్లేష్ ముదిరాజ్‌లు అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్‌సీయూ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిపో నుంచి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరామన్నారు. ఈ మేరకు డిపో మేనేజర్ మురళిరెడ్డి సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, ముద్దు సాయిరామ్ ముదిరాజ్, కొండె సాయి యాదవ్, బాపన్ సాయి తివారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని చిత్రపటానికి వరి ధాన్యంతో అభిషేకం





కీసర, మేజర్ న్యూస్ (జూన్,13): భారతీయ జనతా పార్టీ కీసర మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడి చిత్రపటానికి రైతులు బీజేపీ మండల కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు వరి ధాన్యంతో అభిషేకం చేశారు. 20,000 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయాలని ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి సంతకం చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా కీసర మండల పార్టీ బీజేవైఎం మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు అబ్రబోయిన నాగరాజు ఆధ్వర్యంలో కీసర మండల కేంద్రంలో నరేంద్రమోడి చిత్రపటానికి వరి ధాన్యం తో అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీసర మండలంలోని బోగారం రైతులు, మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి , బోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి , రాగుల అశోక్ ముదిరాజు,గుండె బోయిన ఐలయ్య యాదవ్, మెట్టు కృష్ణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు కోల బాల్ రాజ్ యాదవ్, వంగేటి బాపిరెడ్డి, పవన్ గౌడ్, మల్ల రెడ్డి, సత్యం, శ్రీనివాస్,ఆంజనేయులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలోనే పీర్జాదిగూడ కార్పొరేషన్ భేష్



బుక్‌లెట్‌ను అందజేస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 13)ః పీర్జాదిగూడ అభివృద్ధిలో దేశంలోని అత్యున్నత స్థాయి నగరాలతో సరిసమానంగా పోటీ పడుతోందని కర్నాటక 5వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ సి. నారాయణ స్వామి ప్రశంసించారు. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయత్ రాజ్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, సమీక్ష, విభజన, వనరుల కేటాయింపుపై అధ్యయనం కోసం కర్నాటక ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ సి. నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందం గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించింది. ఈ బృందానికి నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కమిషనర్ త్రిలేశ్వర రావులు స్వాగతం పలికి నగరంలో చేపడుతున్న, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ప్రధానంగా నగరంలో ఏర్పాటు చేసిన హిందూ, ముస్లీం, క్రిస్టియన్ వర్గాలకు ఏర్పాటు చేసిన సమీకృత వైకుంఠధామం, సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కు మినీ ట్యాంక్ బండ్, ఎఫ్సీపీ, సెట్విన్ కేంద్రం, ఏనిమల్ బెర్త్ కంట్రోల్ సెంటర్, బస్తీ దవాఖాన, తడి, పొడి చెత్త సెగ్రిగేషన్ పద్ధతులను కూలకశంగా వివరించారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా ముద్రించిన పోటోలతో కూడిన బుక్లెట్ను పాల్గొన్న సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా కర్నాటక 5వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ సి. నారాయణ స్వామి మాట్లాడుతూ పీర్జాదిగూడ నగరం దేశంలోని ఇతర అత్యున్నత నగరాలకు సమఉజ్జీగా పోటీ పడుతూ బృహత్తర ప్రణాళికలతో అభివృద్ధి పథంలో శర వేగంగా పయనిస్తోందని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా కర్నాటక 5వ ఫైనాన్స్ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి చేయనున్న సిఫార్సుల ప్రతిని మేయర్ వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మొహమ్మద్ సనాహుల్లా (రిటైర్డ్ ఐఏఎస్), రిటైర్డ్ కంట్రోలర్ స్టేట్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ ఆర్.ఎస్ పోండే, ఇఎం ఓఎస్డ వాహబ్ ఖాన్, టీఎస్ జాయింట్ సెక్రటరీ శర్మ, ఐటీసీ చీఫ్ మేనేజర్ ఉమాకాంత్, మారీ ప్రాజెక్ట్ మేనేజర్ సుధా పోలేని, పీర్జాదిగూడ మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఇ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటాం...

## బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్



ఆర్థిక సహాయం అందిస్తున్న స్థానిక నాయకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 13)ఃపిడుగుపాటుకు గుర్రై 5 గేదేలు మృతి చెందిన బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. ఇటీవలే చౌడపూర్ మండల పరిధిలోని లింగన్న పల్లి గ్రామంలో వడ్డె లాలు ఐదు గేదేలు పిడుగుపాటుకు మృతి చెందాయి. కాగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామన్న మాదిగ, దత్తు, రాములు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ

## డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 13)ః వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కానున్న సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలను డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడం కొరకు ప్రత్యేక నిధులను కెటాయించి తరగతి గదుల నిర్మాణం, డిజిటల్ క్లాస్ రూమ్స్, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్,డ్రింకింగ్ వాటర్, ఆంగ్లంలో బోధన,ఉదయం అల్పహారం. మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ విధ్యతో అనేక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో వధ్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో పిల్లలని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, యాసారం మహేష్. నాయకులు పప్పుల అంజిరెడ్డి. కొఆప్షన్ మెంబర్ చిలుముల జగదీశ్వర్ రెడ్డి, కవిడె కుమార్,భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు స్వాగతం సుస్వాగతం



పదోన్నతి ద్వారా దోమ మండలానికి విచ్చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలదాదాపూర్, డి. అమర్నాథ్, అయినాపూర్ ఏ. బాబుచంద్, మోత్కూర్ ఎల్. మల్లేశ్వర్, దిరసంపల్లి బి. వెంకటయ్య, దోమ జి. ఆంజనేయులు, దోమ గర్ల్స్ బి. శ్రీనివాసులు, గుండాల్ పి. మల్లారెడ్డి జి ఎచ్ ఏం గార్లకు పిఆర్టియుటిఏస్ దోమ మండల శాఖ అధ్యక్షులు ఆర్. కేశవులు, ప్రధానకార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మండల శాఖ పక్షాన స్వాగతం – సుస్వాగతం తెలియజేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు గోపాల్, లాల్య కృష్ణయ్య మండల, జిల్లా బాద్యులు భీమయ్య, వీరప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు యువతి మృతి

## తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలో విషాదం



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 13)ః కూలీ పనులకు వేల్లిన ఓ యువతి పిడుగురూపంలో మృత్యువు కబళించింది. ఈ విషాథ సంఘటన తాండూరు మండలం కరన్‌కోట్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథ నం ప్రకారం.... తాండూరు మండలం కరన్‌కోట్ గ్రామానికి చెందిన పర్తు మహేష్ కు దుధ్యాల మండల కేంద్రానికి చెందిన మధులత(23)తో యేడాది క్రితం వివాహమైంది. దంపతులిద్దరు కరన్ కోట్ గ్రామంలో నివాస ముంటున్నారు. మహేష్ డ్రైవర్ పని చేస్తున్నారు. మధులత కూలీ పనులకు వేళ్తుంది. గురువారం కరన్‌కోట్ గ్రామానికి చెందిన శరణు బసప్ప పొలంలో పత్తి విత్తనా లు విత్తేందుకు తోటి కూలీలతో కలిసి కూలీకి వెళ్లింది. పొలంలో దాదాపు 16 మంది కూలీలు పత్తి విత్తనాలు విత్తుతున్నారు. చిను కులతో కూడిన వర్షాం ఒక్కసారిగా భారీగా కురిసింది. ఆ వెంటనే పత్తి విత్తుతు న్న కూలీల మధ్యలో పిడుగు పడింది. మధులత ఒక్కసారిగా కుప్పకులిపోయింది. వెంటనే మధులతోను కరణ్‌కోట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికికే మధులత మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే మధులతో పాటు మరో కూలీ దస్తమ్మకు గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్సపొందుతుంది. మృతురాలు మధుల తను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రిలోని మార్చురి గదకి తరలించారు.కేసు నమోదు చేసుకోని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ విఠల్రెడ్డి తెలిపారు.

# మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

## క్షేత్రస్థాయి పరిశీలించి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న అధికారులు



సర్వే చేస్తున్న అధికారులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 13)ః కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంపై సమగ్ర సర్వేకు సంకల్పించింది. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అధికారులు ఇంటింటికి తిరుగుతూ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ సర్వేకు శ్రీకారం చుట్టారు అయితే గత ప్రభుత్వం ప్రజలకు శుద్ధ జలం అందించలనే ఉద్దేశం తో మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించి. కృష్ణ నది జలాలను పైప్ లైన్ల ట్యాంకుల నిర్మాణలు చేపట్టి నల్లా కలెక్షన్లు ఇచ్చారు. గ్రామాలకు దూరంగా ట్యాంకులు నిర్మించడం పైప్ లైన్ ద్వారా అరకోర అందడం కొన్ని ప్రాంతాల్లో పైప్ లైన్ వేయకపోవడం పైప్ లైన్ వేసిన కొన్ని చోట్ల జామ్ కావడం కొన్ని చోట్లా లికేజీలు ఉండడం వంటి సమస్యలతో నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరికొన్ని ప్రాంతాలకు మిషన్ భగీరథ పథకం కింద త్రాగునీరు ఇంటింటికి అందుతుంది అయినా వేసవిలో పలు ప్రాంతాల్లో తాగునిటీ సమస్యలు తలెత్తాయి దాంతో ప్రభుత్వం తాజాగా మిషన్ భగీరథ పథకం కింద ఏ మేరకు తాగునీరు అందుతుందనే అంశం పై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఇంటింటికి తిరుగుతూ అధికారులు నివేదిక సిద్ధం చేస్తున్నారు.తాజాగా అధికారులు గ్రామ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి ప్రతేక యాప్‌లో సర్వే వివరాలు పొందు పరుస్తున్నారు. నల్లా కనెక్షన్ ఉందా నీరు ఎలా వస్తుంది. రోజు ఎన్ని లీటర్లు సరఫరా అందుతుందన్న అంశాలు పొందుపరుస్తున్నారు.

# రైతులు వానాకాలం పంటలలో జాగ్రత్తలు తీసుకోవాలి

● ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి



ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 13)ః ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం,ఏరువాక కేంద్రం, తాండూర్ వారి ఆధ్వర్యంలో వానకాలం పంటలపై ముందస్తు ప్రణాళిక అవగాహన కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని కేరెల్లి రైతు వేదిక లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన శాస్త్రవేత్త అధిపతి వ్యవసాయ పరిశోధన స్థానం డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ పంటలలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు పంట యాజమాన్య చర్యలను రైతులకు వివరించారు. వానాకాలం పంటల్లో ఆశించే వివిధ పురుగుల,తెగుళ్ళకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి,వివిధ పురుగు మందు మోతాదు,విత్తన శుద్ధి పద్ధతి గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ టి.లక్ష్మణ్ కంది,పత్తి పంటలలో ఎత్తు మడల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ శాస్త్రవేత్త,డాక్టర్ పరిమల వరి,మొక్కజొన్న పంటలలో అందుబాటులో ఉన్న వివిధ రకాల వంగడాల గురించి, కాలవ్యవధుల,వాటి లక్షణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల ఆవశ్యకత గురించి వివరించారు. అదేవిధంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త యమునా మాట్లాడుతూ లింగాకర్షణ బుట్టల వాడే విధానం,వాటి యొక్క ఆవశ్యకత వాటి యొక్క ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ శాస్త్రవేత్త డాక్టర్ టి.రాజేశ్వర్ రెడ్డి,ఏ.డి.ఏ స్వరూప,ఎఓ ఝాన్సీ వివిధ మండలాల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం...

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యన్. మల్లేశం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్13)ఃయూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూల శిక్షణకై దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యన్. మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 కొరకు యస్.టి, యస్.సి, బి.సి అభ్యర్థులకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల గిరిజన ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్సియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణకై దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు 2025 కొరకు తెలంగాణా రాష్ట్ర ఎస్.టి, యస్.సి, బి.సి అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల గిరిజన ఐఎఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్సియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన తెలంగాణా రాష్ట్ర యస్.టి, యస్.సి, బి.సి అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.00 లక్షలు మించరాదని ఆయన అన్నారు. అభ్యర్థులు http://studycircle.cgg.gov.in లాగిన్ అయ్యి జూన్ 13 నుండి జూన్ 30 వరకు ఆన్ లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ అప్లికేషన్ మరియు సూచనలకు http://studycircle.cgg.gov.in లేదా http://twd.telangana.gov.in వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 6281766534 నంబరును అన్ని పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 లోపు సంప్రదించ గలరని ఆయన తెలిపారు.

# నీట్ పరీక్షల్లో సత్తాచాటిన 4గురు ట్రేమిస్ విద్యార్థులు

● మైనార్టీ ట్రేమిస్ స్కూల్ ప్రిన్సిపాల్ పకీర రాత్లావత్‌ను సన్మాంచిన మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అఫ్జల్ షకీల్

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్13)ః

నీట్ పరీక్షల్లో వికారాబాద్ శివారెడ్డిపేట్‌లోని మైనార్టీ ట్రేమిస్ కళాశాలకు చెందిన 4గురు విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన మైనార్టీ ట్రేమిస్ కళాశాల ప్రిన్సిపాల్ పకీర రాత్లావత్,వైస్ ప్రిన్సిపాల్స్ సత్యానంద,కార్తీక్ కిరణ్‌లను గురువారం వికారాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అఫ్జల్ షకీల్ సన్మానించారు. ఇంకా రాబోయే రోజుల్లో కూడా కళాశాల విద్యార్థులు నీట్ పరీక్షల్లో సత్తా చాటాలని వికారాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అఫ్జల్ షకీల్ కోరారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డిపేట్ ఎంఐఎం కౌన్సిలర్ షరీఫ్,రాజీవ్ నగర్ కాలనీ కాంగ్రెస్ లీడర్ ఎండి. అసిఫ్, హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్‌లను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు.

# మాడ్గుల మండలంలో ఎక్సైజ్ అధికారుల దాడులు

● 3లీటర్ల నాటుసారా పట్టివేత, ఇద్దరి అరెస్ట్, 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం ● వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సి.ఐ బధ్యానాథ్ చౌహాన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 13): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామపంచాయతిల పరిధిలోని తాండాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు నిర్వహించి నాటుసారా తయారీకి పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్‌చేసి 3లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఎక్సైజ్‌శాఖ రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందంతో పాటు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పోలీసులు సంయుక్తంగా మాడ్గుల మండల పరిధిలోని కూభ్యతాండ గ్రామపంచాయతి పరిధిలోని కూభ్యతాండ, బావోజీతాండ, మన్యతాండ, దుబ్బతాండ, నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండ, చౌటకుంటతాండలతో పాటు పల్గుతాండ గ్రామపంచాయతి, పల్లెతాండ గ్రామపంచాయతిల పరిధిలో దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నాటుసారా తయారికి పాల్పడుతున్న బావోజీతాండకు చెందిన నేనావత్ చాంప్లి వద్ద 3లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు, అదే విధంగా బావోజీతాండకు చెందిననేనావత్ బిక్కి అనే మహిళ సారా తయారీకి నిల్వ వుంచిన 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఆమెను అరెస్ట్ చేసినట్లు సి.ఐ తెలిపారు. అదే విధంగా పల్లెతాండ శివారులో సోదాలు నిర్వహించి రెండుచోట్ల గుర్తించిన 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఆమనగల్లు క్సైజ్ సర్కిల్ పోలీసు ఉద్యోగులు , ఎక్సైజ్‌శాఖ రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం పాల్గొన్నట్లు సి.ఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు.



అరెస్ట్ చేసిన నిందితురాళ్ళతో ఎక్సైజ్ అధికారులు, ఉద్యోగులు



నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లంపానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

# వర్షం పడితే వంట గది కూలడానికి సిద్ధం

## ఇబ్బందులు పడుతున్నవంట సిబ్బంది



అద్వాన స్థితిలో ఉన్న వంట గది.

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 13)ః తాండూరు మండలం జినుగుర్తి గేటు వద్ద ఉన్న తెలంగాణ మాడల్ స్కూల్లో వంటగది శిథిలా వస్థకు చేరింది. గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షాని కి తా త్కాలికంగా వంటగది దెబ్బతింది. ప్రస్తుతం పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి. మాడల్ స్కూల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు కొనసాగుతున్నాయి. మొత్తం 700 మంది విద్యార్థులు ఉన్నారు. వంట గది శిథిలావస్థకు చేరడంతో వంట చేసేందు కు ఏజెన్సి నిర్వాహాకులు ఇబ్బం దులు పడుతు న్నారు. భారీ వర్షం వస్తే ఎప్పుడు కులుతుం దేమోనని భయందోళన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైన ఉన్నతాదికారులు స్పందించి వంటగదిని మంజూరు చేయాలని కోరుతున్నారు.

# ఘట్టుపల్లి ఆకాన్‌పల్లిలో నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



ఘట్టుపల్లి గ్రామంలోని నర్సరీ మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో శైలజారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 13): మండలలోని ఘట్టుపల్లి, ఆకాన్‌పల్లి గ్రామాలల్లోని నర్సరీలను ,సీసీ రోడ్లును గురువారం మహేశ్వరం ఎంపీడీవో శైలజారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హరితహారానికి మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పరిమళ, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ఘనసత్కారం



ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న కడ్తాల్ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 13): ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా ఎంపికై గురువారం పదవీ ప్రమాణస్వీకారం గావించిన నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డిని కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ ఘనంగా సత్కరించినట్లు బిఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి ఆనంద్, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, కర్కల్‌పహాడ్ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, కడ్తాల్ సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మక్తమాధారం తాజా మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు వారు వివరించారు. ఎమ్మెల్సీని సత్కరించినవారిలో బిఆర్‌ఎస్ నాయకులు జోగు వీరయ్య, ఎంపిటిసిలు గోపాల్, ప్రియా రమేష్, మంజుల చంద్రమౌళి, బిఆర్‌ఎస్ నాయకులు చందు, శివరాం, జైపాల్ తదితరులు ఉన్నట్లు బిఆర్‌ఎస్ కడ్తాల్ మండల నాయకులు వివరించారు.

## మండలంలోని ప్రతి సమస్యలు తీర్చి
# మండల అభివృద్ధికి కృషి చేస్తా




ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 13):మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరి గుడా గ్రామంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాలలో పలు సమస్యలు పరిష్కరించడానికి గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలతో చర్చించి సమస్యలను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల దగ్గర ప్రమాదం పొంచి ఉన్నదని సొంత నిధులతో రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తామని. గ్రామాలలో త్రాగునీరు సాగునీరు, డ్రైనేజీ, కోతుల కుక్కల బెడద, రోడ్డు మరమ్మత్తులు సమస్యలు తీర్చి మండల అభివృద్ధికి పాటుప డతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్ రెడ్డి గారు గ్రామ కార్యదర్శి శశి కుమార్, గ్రామ పెద్దలు గ్రామ యువత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్బీఓల్
# శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం..



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 13): మండలం పరిధిలోని బెన్నూర్ గ్రామానికి చెందిన ఈడిగి లక్ష్మీ మృతి చెందిన విషయం తెలుసుకున్న యాలాల కంపెనీ ఆర్బీఓల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించిన అనంతరం ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో మృతురాలి కుటుంబానికి రూ. 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయన అందుబాటులో లేనందున బెన్నురు గ్రామానికి సంబందించిన వికాస్ జోషి కాంగ్రెస్ నేతలు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు
# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కొడంగల్ మేజర్ న్యూస్ (జూన్ 13): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. గురునాథ్ రెడ్డికి కొడంగల్ మండలంలోని పర్సపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సయ్యద్ అంజాద్, నాయకులు ఎన్గుల భాస్కర్, వినోద్, మొగులయ్య, జయతీర్థ చారి, ఎస్.శ్రీనివాస్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా వారు శాలువాలతో సన్మానించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# బ్రాహ్మణపల్లి- ఆర్కపల్లి అనుసంధాన రోడ్డులో వంతెన నిర్మించాలి

★మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి భూమిపూజ చేశారు

★రూ.15లక్షల వ్యయంతో చేపట్టే ఈ వంతెన నిర్మాణ పనులను అధికారులు వెంటనే ప్రారంభించాలి : బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య



వాగుపై వంతెన లేక గోతులమయంగా మారిన రహదారి



వంతెన నిర్మాణానికి భూమిపూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి,ప్రజాప్రతినిధులు, నాయకులు ( ఫైల్ ఫోటో)

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 13): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నుండి ఆర్కపలి రోడ్డుకు అనుసంధానంగా ఉన్న రహదారిలో వాగుపై వంతెన లేక యేండ్ల కాలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి శాసనసభ్యులుగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డికి అప్పటి బ్రాహ్మణపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల గౌరవాధ్యక్షులు వివరించారు. దీంతో శాసనసభ్యులుగా తొలిసారిగా మాడ్గులకు వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి ఈ యేడాది జనవరి 30న మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి 15లక్షల రూపాయల వ్యయంతో వాగుపై వంతెన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా వంతెన నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రహదారి గుండా ఆర్కపల్లి రోడ్డుకు చేరుకోవడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రాహ్మణపల్లి నుండి ఆర్కపల్లి రోడ్డుకు ఈ రహదారి గుండా చేరుకునేందుకు కేవలం 300 మీటర్ల దూరం ఉండగా వంతెన లేని కారణంగా కొత్తబ్రాహ్మణపల్లి మీదుగా సుమారు రెండు కిలోమీటర్ల దూరభారంతో రాకపోకలు సాగించాల్సి వస్తున్నట్లు ప్రస్తుత బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య వివరించారు. ఈ రహదారిపై వంతెన నిర్మిస్తే వాహనదారులే కాకుండ సమీప పొలాల రైతులకు ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన వివరించారు. వాగుపై వంతెన నిర్మాణ పనులు అధికారులు వెంటనే ప్రారంభించేలా చర్యలకు గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపించనున్నట్లు ఆయన తెలిపారు.



వివరాలు తెలుపుతున్న బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య

## అంటువ్యాధులు ప్రబలకుండా
# ముందస్తు చర్యలు
## పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 13):వర్షాకాలం సమీపించడంతో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానకిరామ్ చౌహన్, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేయకండి

- జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి
- మన ఊరు - మన బడిని కొనసాగించాలని విజ్ఞప్తి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 13): తెలంగాణలో విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేయకుండా కాంగ్రెస్ పాలకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ , %దీ=ా% పార్టీ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకటరమణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన గురువారం విలేఖరులతో మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఈ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యావ్యవస్థ గాడిలో పడదని , సీఎం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని అన్నారు. విద్యాశాఖను తనవద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిపై శ్రద్ధపెట్టే తీరిక లేకపోవడంవల్ల అనేక తప్పులు దొర్లుతున్నాయని అన్నారు. నిరంతర పర్యవేక్షణ లేకపోవడంవల్ల జవాబుదారీతనం లోపించి తప్పులు జరుగుతున్నాయని చెప్పారు. చనిపోయిన టీచర్లకు మూల్యాంకనం డ్యూటీలు వేయడం , వారు విధులకు హాజరు కాలేదని షోకాజ్ నోటీసులు జారీచేయడం తదితర చర్యలతో విద్యావ్యవస్థ ప్రతిష్ఠ దిగజారిందని ఆవేదన వ్యక్తంచేశారు. అమ్మ ఆదర్శ కమిటీలలో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర లేకుండా చేయడం కూడా సరైంది కాదని అన్నారు. ఇప్పటికే విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత అంశంలో మినహాయింపు ఇవ్వడం సబబుగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 5698 పోస్టులతో డీఎస్సి నోటిఫికేషన్ ఇస్తే 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ పాలకులు దానిని కేవలం 11వేలకే పరిమితంచేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు. కళాశాలల విద్యార్థులు ఫీజు రీయంబర్సుమెంట్లు , స్కాలర్ షిప్పులు ఆగిపోయి అవస్థలు పడుతున్నారని చెప్పారు. విద్యార్థులు స్కాలర్ షిప్పుల పోరాటానికి సిద్ధమవుతున్నారని , వెంటనే 7650 కోట్ల నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “ మన ఊరు - మన బడి “ కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారడమేకాక మౌళిక వసతులు సమకూరుతున్నాయని చెప్పారు. భేషజాలకు పోకుండా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. విద్యావ్యవస్థను నిర్లక్ష్యంచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# పోలీస్‌లు గౌతపూర్ రోడ్డుకు మరమ్మత్తులు



మరమత్తులు చేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (జూన్ 13):
గుంతలమయమైన రోడ్డుకు కరన్ కోట్ పోలీసులు మరమ్మత్తులు చేయించారు. పట్టణంలోని శేష్ ప్రభు టాకిస్ నుంచి గౌతపూర్ వరకు రోడ్డు గుంతలమయమైంది. దీంతో కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి స్పందించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా గుంతలను మూయించారు. గుంతల్లో నాపరాతి ముక్కలను వేసి జేసీబీతో చదును చేయించారు. వర్షాకాలం రావడంతో గుంతల్లో వర్షాపునీరు చేరి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో గుంతలకు తాత్కా లికంగా మరమ్మత్తులు చేయించడంతో వాహనదారులు, స్థానికులు పోలీసుల పనితీరుపై హార్షం వ్యక్తం చేశారు.